ఇళ్ల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

టెలీ కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో కలెక్టర్ జితేశ్ వి పాటిల్

బీసీ వసతిగృహాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : ఇందిరమ్మ ఇండ్ల కోసం నిరుపేదలు చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, పెండింగ్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, ధరణి పెండింగ్ దరఖాస్తులపై అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందనతో కలిసి జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, పీడీ హౌసింగ్ శంకర్, ఆర్డీవో, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించాలని, వచ్చిన దరఖాస్తులను ఎల్-1, ఎల్-2, ఎల్-3గా విభజించాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. వారం రోజుల్లో ధరణి మాడ్యూల్ పెండింగ్ దరఖాస్తులన్నీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

బీసీ బాలుర వసతిగృహం తనిఖీ చేసిన కలెక్టర్

భద్రాచలం, మార్చి 6: భద్రాచలంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వసతి గృహంలో గదులు, మరుగుదొడ్లు, బట్టలు ఎండబెట్టే స్థలాన్ని పరిశీలించారు. వసతిగృహంలో గదుల తలుపులు, కిటికీలు, మరుగుదొడ్లకు తలుపులు, ప్రధాన గేటు సరిగా లేకపోవడాన్ని గమనించి వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు భోజనం చేయడానికి వీలుగా వసతిగృహంలో డైనింగ్‌హాల్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించి నివేదికలు పంపాలని బీసీ సంక్షేమ అధికారి ఇందిరను ఆదేశించారు. వసతిగృహ సమస్యల పరిష్కారానికి నివేదికలు అందిస్తే పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు

మాట్లాడుతున్న ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్

చర్ల, మార్చి 6: మావోయిస్టులకు సహకరించవద్దని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. పోలీస్ కనెక్ట్ ప్రోగ్రాంలో భాగంగా ఆయన గురువారం మండలంలోని మావోయిస్టు ప్రభావిత గ్రామాలైన బట్టిగూడెం, రామచంద్రాపురం గ్రామాల్లో ఆయన పర్యటించి ఆదివాసీలతో మాట్లాడారు. రెండు ఆదివాసీ గ్రామాల్లో ఇంటింటికి ఏఎస్పీ తిరిగి ఆదివాసీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌కుమార్, సీఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

'ఆశ్రమ' విద్యార్థులతో సహపంక్తి భోజనం

పిల్లలతో కలిసి భోజనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్

ఇల్లెందు, మార్చి 6: స్థానిక పాకాల రోడ్డులోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ గురువారం తనిఖీ చేవారు. మెనూ బోర్డు పరిశీలించారు. అక్కడి సౌకర్యాలను, మరుగు దొడ్లను, పరిసరాల పరిశుభ్రతను, వంటశాలను పరిశీలించారు. పిల్లలతో సహపంక్తి భోజనం చేశారు. మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ లాల్యీ, హెచ్ఎం, వార్డెన్ పాల్గొన్నారు.

వర్మీ కంపోస్టుపై అవగాహన అవసరం

వర్మీ కంపోస్ట్ తయారీపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన అవసరమని ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ అన్నారు. వర్మీ కంపోస్ట్ తయారీపై స్థానిక పదో వార్డులోని మహిళా సంఘాల సభ్యులకు గురువారం అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత, వర్మీ కంపోస్ట్ తయారీ, తడి-పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

పరీక్ష కేంద్రం వద్ద డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

చంద్రుగొండ, మార్చి 6: స్థానిక కేజీబీవీలోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్ గురువారం తనిఖీ చేశాడు. విద్యార్థులకు సౌకర్యాలపై ఆరా తీశారు. ఎస్సై శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు, మార్చి 6: ''నేటి సమాజంలోని లింగ వివక్ష, లైంగిక దోపిడీ-దాడులపై బాలికలు, మహిళలు అవగాహన పెంచుకోవాలి. నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. స్వయం కృషితో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి. అంతిమంగా అందలం (ఉన్నత శిఖరాలను చేరుకోవడం) ఎక్కాలి. అక్కడి నుంచి.. స్త్రీ జాతి అభ్యున్నతికి తమ పరిధిలో కృషి చేయాలి'' అని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికారెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలికలు/మహిళల హక్కులు, బాధ్యతలు, మహిళా సాధికారతపై గురువారం ఇల్లెందులోని ఎస్సీ బాలికల వసతి గృహంలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మహిళలపై, బాలికలపై దాడులు, అక్రమ రవాణా తదితరాంశాలపై అవగాహన ఉండాలన్నారు. విపత్కర పరిస్థితుల నుంచి తెలివిగా బయటపడేందుకు, స్వీయ రక్షణతో పోరాడేందుకు, న్యాయపరంగా ఎదిరించేందుకు సంసిద్ధంగా ఉండాలని అన్నారు. డయల్ 100, ఇతర టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన ఉండాలన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు రవికుమార్ నాయక్, ఉమామహేశ్వర రావు, పాఠశాల హెచ్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లెందు, మార్చి 6: మహిళా దినోత్సవం సందర్భంగా ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం మహిళలకు ఆటల పోటీలు జరిగాయి. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రామవరం, మార్చి 6: రామవరంలో గురువారం మహిళలకు ఆటల పోటీలను సింగరేణి ఏజీఎం హనాసుమలత, డీజీఎం శివకేశవరావు ప్రారంభించారు. సింగరేణి సేవా సమితి సభ్యులు, ఉద్యోగినులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, మార్చి 6: ఈ నెల 8న కొత్తగూడెంలో జరిగే మహిళా దినోత్సవ సభను మహిళలంతా జయప్రదం చేయాలని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఎదల్లపల్లి సావిత్రి కోరారు. మండలంలోని పోచారం గ్రామంలో గురువారం గ్రూప్ సమావేశంలో మాట్లాడారు. విజయ, రమాదేవి, పద్మ, లక్ష్మి, చిలకమ్మ, సుమ పాల్గొన్నారు.

పాల్వంచ, మార్చి 6: ఈ నెల 8న మహిళా దినోత్సవాన్ని మహిళలు జయప్రదం చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీసంశెట్టి పద్మజ కోరారు. స్థానిక చంద్రరాజేశ్వరరావు భవన్‌లో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గాలి పద్మ, దాసరి లక్ష్మి, కమటం ఈశ్వరమ్మ, వగ్గేలా పద్మ, భాను, సత్తెమ్మ, అనసూర్యమ్మ పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్, మార్చి 6: మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో గురువారం మహిళా గ్రూప్ సమావేశాన్ని పీవోడబ్ల్యూ నాయకురాలు వీరమల్ల ఉమ నిర్వహించారు. ఈ నెల 8న శ్రామిక మహిళల పోరాట దినం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా జిల్లావ్యాప్తంగా ప్రదర్శనలు, సదస్సులు ఉంటాయన్నారు. వీటిని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు జ్యోతి, బుడగం కొమరమ్మ, కళ్లెం పద్మమ్మ, సోమ కలమ్మ, దారా పద్మ, జక్కుల గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం, మార్చి 6: సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) కార్యాలయంలో గురువారం ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ) సమావేశం జరిగింది. పీవోడబ్ల్యూ నాయకురాలు తోడెం దుర్గమ్మ మాట్లాడుతూ.. మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు గంగాధర నాగమణి, నూపా సరోజిని, జుంజునూరి ముక్తేశ్వరి, పెళ్లూరి మంగ, పర్వతం జ్యోతి, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతో అప్రమత్తం.. అభివృద్ధితో అందలం..

న్యాయమూర్తి కీర్తి చంద్రికారెడ్డి

ఇల్లెందు : మాట్లాడుతున్న న్యాయమూర్తి కీర్తి చంద్రికారెడ్డి

రామవరం: ఆటల పోటీలో మహిళలు

వేపలగడ్డలో సమ్మక్క, పగిడిద్దరాజు జాతర

సమ్మక్క, పగిడిద్దరాజు జాతరలో భక్తులు

గుండాల, మార్చి 6: మండల పరిధిలోని వేపలగడ్డ గ్రామంలో గిరిజన ఆదివాసీల ఆరాధ్యదైవాలు సమ్మక్క, పగిడిద్దరాజు గద్దెపైకి రావడంతో భక్తుల కోలాహలం నెలకొన్నది. వేపలగడ్డ గ్రామంలో పగిడిద్దరాజు జాతర అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. ఆరైం వంశీయుడు పగిడిద్దరాజు గద్దెపైకి వస్తుండడంతో గురువారం నిండుజాతర మొదలైంది. జనంలోకి బయలుదేరిన వనదేవత సమ్మక్కకు భక్తులు జయహో సమ్మక్క తల్లి అంటూ ఆనందపారవశ్యంతో సాష్టాంగ దండాలు పెడుతూ స్వాగతం పలికారు. కుంకుమ భరణి రూపంలో సమ్మక్క తల్లి మాడిమోరి గుట్ట నుంచి జనంలోకి వచ్చింది. మహిమగల వనదేవతలను దర్శించుకునేందుకు భక్తులు శివసత్తుల పూనకాలతో ఊగిపోయారు. సమ్మక్కకు ఎదురెళ్లి ఆదివాసీ సాంప్రదాయాల నడుమ సమ్మక్క, పగిడిద్దరాజుకు వివాహం జరిపించారు. పూజారులు, వడ్డెలు, తలపతులు అప్పయ్య, నాగయ్య, భిక్షం, బుచ్చయ్యలు దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి వరకు జాతరను ఘనంగా నిర్వహించారు.నిర్వాహకులు లక్ష్మినర్సు, లచ్చుపటేల్, కాంతారావు, చిన్న కాంతారావు, లక్ష్మయ్య, సమ్మయ్య, సత్యం అన్ని ఏర్పాట్లు చేయగా, ఎస్సై రాజమౌళి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎనిమిది కుటుంబాలకు హెచ్చరిక

ఊరి నుంచి వెళ్లకుంటే చంపేస్తామని మావోయిస్టుల హుకుం

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బైరామ్‌గఢ్‌లో ఘటన

కొత్తగూడెం ప్రగతి మైదాన్, మార్చి 6 : రెండు గ్రామాలకు చెందిన ఎనిమిది కుటుంబాలను చంపేస్తామంటూ మావోయిస్టులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బైరామ్‌గఢ్‌లో గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. బైరామ్‌గఢ్ బ్లాక్‌లోని రెండు గ్రామాలకు చెందిన ఎనిమిది కుటుంబాలను బహిష్కరిస్తూ, ఊరు విడిచి వెళ్లకపోతే చంపేస్తామంటూ సాయుధులుగా వచ్చిన సుమారు 50 మంది మావోయిస్టులు హెచ్చరించినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం వారంతా కిలేపాల్-వాహన్‌పూర్‌కి తలదాచుకునేందుకు వెళ్లినట్లు సమాచారం. అయితే వీరికి రక్షణ కల్పించేందుకు పోలీస్ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

ఇద్దరు మహిళా మావోయిస్టుల లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతేవాడ జిల్లాకు చెందిన ఇద్దరు మహిళా మావోయిస్టులు పోలీస్ అధికారుల ఎదుట గురువారం లొంగిపోయారు. మావోయిస్టు పార్టీకి చెందిన ప్లాటూన్ నెంబర్-24కు చెందిన సభ్యులు భీమా వెట్టి, జోగి కుంజాం ఒక్కొక్కరిపై రూ.లక్ష చొప్పున రూ.2 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలపై అసంతృప్తి, పోలీస్ అధికారులు చేపడుతున్న ఆపరేషన్స్‌లో భాగంగా ఒత్తిడి తాళలేక వీరిద్దరూ జన జీవన స్రవంతిలో కలిసిపోయినట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు.

సీపీఆర్ విధానంపై అవగాహన

మణుగూరు టౌన్, మార్చి 6: భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఆధ్వర్యంలో భద్రత వారోత్సవాల్లో భాగంగా ఉద్యోగులకు సీపీఆర్ విధానంపై అవగాహన కార్యక్రమాన్ని అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. బీటీపీఎస్ వైద్యులు మనోహర్, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు నిఖిల్ పాల్గొని బీటీపీఎస్ ఉద్యోగులు, కార్మికులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు.

క్రెడిట్ సొసైటీ సేవలు స్ఫూర్తిదాయకం

మణుగూరు టౌన్, మార్చి 6: ఓపెన్ కాస్టు ఎంప్లాయీస్ కో ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ పాలక మండలి సేవలు స్ఫూర్తిదాయకమని ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రకాశం ఖని ఓసీ ఎంప్లాయీస్ కో ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ శ్రీరామరక్షగా నిలుస్తుందని, అందులో ఉన్న పాలకమండలి, డైరెక్టర్లు పాత్ర మరువలేనిదని, వారంతా అందించే ఉచిత సేవలు స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఈ ఏడాది ఓసీ 2 క్రెడిట్ సొసైటీ ద్వారా కోటి రూపాయల వరకు లాభాలు ఆర్జించి వాటిని సొసైటీ సభ్యులకు పంచిన సందర్భంగా ఏరియా టీబీజీకేఎస్ నాయకులు పాలక మండలి సభ్యులైన సురేష్‌కుమార్, మధుసూదన్‌రావు, లింగబాబు, ఓంరాకి బాపులు, సొసైటీ డైరెక్టర్లు సంజీవరావు, జ్యోతి, విల్సన్ రాజు, రాములు, జానకీ ప్రసాద్, డీవీవీ సత్యనారాయణ, నాగరాజు, అశ్విన్, మనితేజను గురువారం సన్మానించారు.

మొక్కల నరికివేతను అడ్డుకున్న గ్రీన్ భద్రాద్రి

భద్రాచలం, మార్చి 6: పట్టణంలోని ఐటీడీఏ రోడ్‌లో ఓ గృహ యజమాని ఇంట్లో గోదావరి వాటర్ వచ్చే పైపులైనుకు అడ్డం వస్తుందని పదేళ్ల క్రితం గ్రీన్ భద్రాద్రి నాటిన చెట్లను నరకబోతుండగా గ్రీన్ భద్రాద్రి గౌరవాధ్యక్షుడు, హరితమిత్ర గోళ్ల భూపతిరావు అక్కడకు వెళ్లి సదరు గృహ యజమానిని అడ్డుకున్నారు. మొక్కల విశిష్టతను ఆయనకు వివరించి కౌన్సిలింగ్ ఇచ్చి నరకకుండా నియంత్రించారు. చిన్న చిన్న కారణాలు చూపి చెట్లను నరకవద్దని, రోజురోజుకు పెరుగుతున్న వేసవి తాపాన్ని తగ్గించేవి చెట్లేనని, వాటిని కాపాడుకుంటే మనతో పాటు భావితరాలు ఆరోగ్యంగా ఉంటారాని హితవు పలికారు. ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే అధికారులకు ఫిర్యాదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకునేంత వరకు పోరాడుతామని తెలిపారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, మార్చి 6: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు.

రామయ్యను దర్శించుకున్న ఖమ్మం జిల్లా జడ్జి


రామయ్య సన్నిధిలో ఖమ్మం జిల్లా జడ్జి

భద్రాచలం, మార్చి 6: భద్రాచలం సీతారామచంద్ర స్వామిని ఖమ్మం జిల్లా జడ్జి రాజగోపాల్ కుటుంబసమేతంగా గురువారం దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా ధ్వజస్తంభం, గర్భగుడిలో ఆయన పూజలు నిర్వహించగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు, శ్రీఅభయాంజనేయస్వామి వార్లను దర్శించి పూజలు చేయగా ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేస్తుండాలి : ఎస్పీ

బూర్గంపహాడ్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజ్

బూర్గంపహాడ్, మార్చి 6: సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తుండాలని ఎస్పీ బిరుదరాజ్ రోహిత్‌రాజు అన్నారు. గురువారం బూర్గంపహాడ్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కంటికి కనపడకుండా ఆన్‌లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ విస్తృత ప్రచారం చేయాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశీలించి అక్కడున్న పోలీసు అధికారులు, సిబ్బందికికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో స్టేషన్‌కు వచ్చే వారిపట్ల పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలని సూచిస్తూ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసుల సత్వర పరిష్కారానికి ప్రతిఒక్కరూ బాధ్యతతో ఉండాలన్నారు. ఆయన వెంట ఎస్సైలు రాజేష్, నాగభిక్షం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట కార్మికుల ధర్నా

కొత్తగూడెం అర్బన్, మార్చి 6 : జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పని చేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో భద్రాద్రి కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఏజే రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు, అద్దె బస్సు కార్మికులు, పెట్రోల్ బంక్, షాపింగ్ మాల్స్, ప్యాకింగ్ వర్కర్స్, నర్సరీ కార్మికులు, ప్రైవేట్ నర్సింగ్ హోం, బిల్డింగ్ వర్కర్స్, గుమస్తాలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే కార్మికులందరికీ కనీస వేతన జీవో అమలు చేయాలని కోరారు. అనంతరం జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో సీఐటీయూ ప్రతినిధి బృందం, వివిధ రంగాల కార్మికులు వినతిపత్రం అందజేశారు.

ఫ్రీజర్‌బాక్సు అందజేత

మణుగూరు టౌన్, మార్చి 6: మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా ట్రస్టు వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు పుసునూరి భాస్కర్ సూచనలతో పాల్వంచకు చెందిన సీతారాములు ఆర్థిక సాయంతో ఫ్రీజర్ బాక్సును డబుల్‌బెడ్‌రూం ఇండ్ల వద్ద ఉన్న మేముసైతం కార్యాలయంలో దీనిని ప్రారంభించారు.

ట్రేడ్ లైసెన్సు ఫీజు వసూళ్లపై పునఃపరిశీలన చేయాలి

మణుగూరు టౌన్, మార్చి 6: మణుగూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున మున్సిపాలిటీకి ట్రేడ్ లైసెన్సు ఫీజు వసూళ్లపై పునఃపరిశీలన చేయాలని వ్యాపారవేత్తలు వినతి పత్రాన్ని అందించారు. మణుగూరు చిన్న పట్టణం కావడంతో ఇటీవల ఆన్‌లైన్ షాపింగ్ విస్తృతంగా పెరిగిన నేపద్యంలో స్థానిక వ్యాపారులు ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని, ఈ పరిస్థితుల్లో ట్రేడ్ లైసెన్సు ఫీజులు విధించడం చిన్న, మధ్య తరహా వ్యాపారులపై మరింత భారం పడుతుందని అన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు సింగరేణి విద్యార్థి

మణుగూరు టౌన్, మార్చి 6: గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సైన్స్ ఇన్‌స్పైర్ మనాక్ అవార్డు 2024-25 లో సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థి ఇంతియాక్ ప్రతిభ కనబర్చారు. ఇంక్ ఫ్రం స్మోక్ అనే అంశానికి ఎంపికై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.10 వేలు, వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు, వర్కింగ్ మోడల్స్ తయరు చేసి రాబోయే సంవత్సరంలో జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో ప్రదర్శించడానికి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్, హెచ్ఎం స్వరూపరాణిలు విద్యార్థిని అభినందించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **KOUDAGANI MAHESWAR** S/o. Komaraiah, **Age: 51**Years, Occ : Private College Lecturer, **R/o.** Gowtham Nagar, Old Kothagudem Town and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

A Portion of RCC building bearing H.No.1-3-153/1, with a plinth area of 475 Sq.feet & ACC roofef house with a plint area of 181.25 Sq.Feet in the house site an extent of 245-33 Sq.yards of 205-12 Sq meters situated at With in Municipal limits at Gowthamnagar, Old Kothagudem Town and Mandal,Bhadradri Kothagudem District, SRO Limits of Kothagudem bounded by: **EAST:** Municipal Road, **WEST:** Way, **NORTH:** House of Odela Prabha, **SOUTH :** Joint wall of The Building of Koudagani Vignesh.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278

Kothagudem Dt :06.03.2025

ముద్దాయిలకు జడ్జి వినూత్న తీర్పు

భద్రాచలం, మార్చి 6: భద్రాచలం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ గురువారం వివిధ కేసుల్లో పట్టుబడిన ముద్దాయిలకు వినూత్న తీర్పు ఇచ్చారు. పట్టణ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, బూర్గంపహాడ్ పోలీస్‌స్టేషన్ల నుంచి కోడిపందాలు, పేకాట, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారికి జరిమానతో పాటు కమ్యూనిటీ సర్వీస్‌లో భాగంగా ఎస్టీ బాలుర వసతిగృహం, పరిసరాలను పరిశుభ్రం చేయాలని తీర్పు వెలువరించారు. జడ్జి ఆదేశాల మేరకు ముద్దాయిలు వసతిగృహం పరిసరాలు, వసతిగృహంలో తరగతి గదులను శుభ్రం చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

9న రవన్న వర్ధంతి సభ

ఇల్లెందు రూరల్, మార్చి 6: రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) వర్ధంతి సభను ఈ నెల 9న ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) కొమరారం ప్రాంతీయ కార్యదర్శి బుర్ర రాఘవులు చెప్పారు. ఆయన గురువారం కొమరారంలో పార్టీ సమావేశంలో ఈ విషయం చెప్పారు. సభను శ్రేణులు జయప్రదం చేయాలని కోరారు. నాయకులు మోడెం రాంబాబు, సత్యనారాయణ, లక్ష్మయ్య, సత్యం, కోటేష్, బుర్ర లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి, మార్చి 6: రవన్న వర్ధంతి సభ వాల్ పోస్టర్‌ను సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) నాయకులు గురువారం మండలంలోని గురువారం కమలాపురం, చలమలన్ననగర్ గ్రామాల్లో ఆవిష్కరించారు. నకిరికంటి నాగేశ్వరరావు, మల్లయ్య, వేముల శ్రీను, మడివి దేవయ్య పాల్గొన్నారు.

ప్రొబేషనరీ ఎస్సైగా అఖిల

అశ్వారావుపేట, మార్చి 6: ప్రొబేషనరీ ఎస్సైగా కె.అఖిల గురువారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఎస్సై యయాతి రాజుకు రిపోర్ట్ చేశారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

టేకులపల్లి, మార్చి 6: మండలంలోని తావుర్యాతండా గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ సర్పంచ్ కోరం సురేందర్ గురువారం ప్రారంభించారు.

'మద్యం సిండికేట్‌ను అడ్డుకోవాలి'

టేకులపల్లి, మార్చి 6: మండలంలో మద్యం సిండికేట్ ఆగడాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ కోరారు. ఆయన గురువారం టేకులపల్లిలోని సేవాలాల్ గుడి ఆవరణలో మండల స్థాయి సమావేశంలో మాట్లాడారు. బానోత్ కిషన్, లావుడ్య వెంకటేష్, నాగరాజు, సురేష్, లాలు పాల్గొన్నారు.

వీకేవోసీ ప్రైవేటీకరణ వద్దని వినతి

రామవరం, మార్చి 6: వీకేవోసీని ప్రైవేటీకరించవద్దని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు గురువారం ఏరియా పరిధిలోని సివిల్ ఏజీఎం రామకృష్ణకు వినతిపత్రం ఇచ్చారు.

'నిబంధనల ప్రకారమే టెండర్లు'

పాల్వంచ, మార్చి 6: కేటీపీఎస్ బూడిద కాంట్రాక్టును టీజీ జెన్‌కో నిబంధనల ప్రకారంగానే తాము దక్కించుకున్నట్లు బట్టు లక్ష్